batukammanews.com
TEL/2019/78873

# బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

21 సెప్టెంబర్ 2026
సోమవారం

- బహుజన రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ను గద్దె దించాల్సిందే
- నన్ను ఆశీర్వదిస్తే రేవంత్ రెడ్డి, కేసీఆర్, మోడీతో పోరాడుతా..

2 లో



# నేను బహుజనుల బాణాన్ని...

# యువకుల యుద్ధ నినాదాన్ని..

**బలవంతుడినని దురహంకారంతో సీఎం వీర్రవీగుతున్నాడు**

**తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత**

నేను కాంగ్రెస్ వదిలిన బాణాన్ని అని బీఆర్ఎస్ అంటోంది. ముఖ్యమంత్రి అసెంబ్లీలో బీఆర్ఎస్ వాళ్ల ఆస్తుల లెక్కను నాతో కలిపి చెప్పి నేను బీఆర్ఎస్ వదిలిన బాణాన్నిఅంటున్నాడు. ఇంకొంత మంది తెలిసి తెలియక నేను బీజేపీ బాణాన్ని అంటున్నారు. నేను బహుజనుల బాణాన్ని. యువజనుల యుద్ధ నినాదాన్నిఅని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత అన్నారు. ఆదివారం కోడంగల్ లో కోస్గి పాంచజన్య సంకల్ప సభ లో కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ అంబేడ్కర్ వాదాన్ని నేను. పూలే గారి ఆత్మగౌరవాన్ని నినాదాన్ని నేను.సాయిత్రి భాయ్ ఆశయాలతో నీటారుగా నిలబడి మగమహారాజులకు ఛాలెంజ్ విసురుతున్న వీరవనితను నేను అని అన్నారు. పండుగ సాయన్న, తుర్రేబాజ్ ఖాన్, రాణి లక్ష్మమ్మ వారసులైన మా మహబూబ్ నగర్ జిల్లా ప్రజలకు వందనాలు.

– కోడంగల్, బతుకమ్మ



## కేసీఆర్ ది రైతు పాలన అయితే..

# రేవంత్ రెడ్డిది రాక్షస పాలన..

- యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరికలు
- మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు

2 లో

కేసీఆర్ ది రైతు పాలన అయితే?రేవంత్ రెడ్డిది రాక్షస పాలన అని ఆనాడు 24 గంటల కరెంట్ వస్తే.. నేడు 6, 7 గంటల కరెంటు మాత్రమే వస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్‌లో బీఆర్ఎస్ పార్టీలో చేరికల కార్యక్రమం జరిగింది.

– యాదాద్రి భువనగిరి, బతుకమ్మ



# రచ్చకెక్కిన బిల్లుల లొల్లి

**కల్లెడి గ్రామ పంచాయితీకి తాళం**
**ప్రజాప్రతినిధుల మధ్య ముదిరిన పంచాయితీ**

పంచాయితీలలో చెక్ పవర్ విషయంలో సర్పంచ్, ఉప సర్పంచ్ లకు మాత్రమే అధికారం ఉండగా ఇటీవల ప్రభుత్వం పంచాయితీ కార్యదర్శులకు కూడా అందులో భాగస్వామ్యం చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించింది. ఎందుకంటే సర్పంచ్, ఉప సర్పంచ్ లు కూడబలుకుని నిధులను దుర్వినియోగం చేసే అవకాశం ఉందని అభిప్రాయం ఉంది. కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం ఫరీద్ పేట్ పంచాయితీలో సర్పంచ్ తీరుపై ఏకంగా పాలకవర్గం తిరుగుబాటు చేసి జిల్లా అధికార యంత్రాంగానికి ఫిర్యాదు చేశారు. నిధుల దుర్వినియోగంపై పంచాయితీలోనే సర్పంచ్ దిష్టిబొమ్మను దహనం చేసిన ఘటన విషయం తెల్సిందే.

– నిజామాబాద్, బతుకమ్మ




2 లో

# నాగారం శివారులో మహిళ దారుణ హత్య

4 లో

కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం నాగారం గ్రామ శివారులో ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది.

– లింగంపేట, బతుకమ్మ



## ఎలక్ట్రీషియన్‌లుగా గుర్తించండి

3

- పనికి తగ్గ వేతనం ఇవ్వండి
- కొనసాగుతున్న కార్పొరేషన్ నాన్ పీహెచ్ వర్కర్ల నిరసన

# రచ్చకెక్కిన బిల్లుల లొల్లి

నిజామాబాద్ జిల్లా అలూర్ మండలం కల్లెడి స్థానిక గ్రామ సచివాలయంకు శనివారం గ్రామ పంచాయితీ కార్మికులు తాళం వేయడం చర్చనీయాంశంగా మారింది. గ్రామ ప్రజాప్రతినిధుల మధ్య నిధుల దుర్వినియోగం వివాదం తీవ్రరూపం దాల్చింది. గ్రామంలో ఎన్ఆర్ ఈజీఎస్ నిధుల వినియోగంలో దుర్వినియోగం జరిగిందని ప్రథమ పౌరురాలిపై పాలకవర్గం ఆరోపణలు చేయడం కలకలం రేపింది. దానిపై గ్రామ మొదటి పౌరురాలు భర్త ప్రత్యారోపణలు ప్రత్యర్థులపై చేస్తున్నారు. నిధుల ఖర్చులకు సంబంధించిన లెక్కలు ఇవ్వాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. దానిని జీర్ణించుకోలేని పాలకవర్గ ప్రథములు ఏకంగా పంచాయితీ పారిశుద్ధ్య కార్మికులతో గ్రామ సచివాలయానికి తాళం వేయించడం చర్చకు దారితీసింది. నిధుల దుర్వినియోగంపై సమాధానం చెప్పాల్సింది పోయి, లేనిపోని అపవాదులు వేస్తున్నారని గ్రామ ప్రజాప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధి పనుల చెక్కులపై, తీర్మానాలపై సంతకాలు పెట్టడం లేదని, కావాలనే పనులను అడ్డుకుంటున్నారని ఆరోపణలు చేయడంపై మండిపడుతున్నారు. ప్రజల పక్షాన నిలబడి నిధుల జవాబుదారీతనం అడిగితే, తప్పుడు ఆరోపణలతో బద్నాం చేయడానికి ప్రజాప్రతినిధి భర్త ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు.గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం, అభివృద్ధి పనులలో విచ్చల విడిగా బిల్లులు రాసుకొని అందిన కాడికి దోచుకుందామని ఒకరిపై ఒకరు తప్పుడు ఆరోపణలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని వాదనలు తెరపైకి వస్తున్నాయి. గ్రామ పంచాయతీ నుంచి ఎంజిఎన్ ఆర్ ఎస్ కూలీల కోసం ప్రతి రోజున నీటిని అందిస్తున్నారని దానికి సంబంధించిన బిల్లులు ఫిబ్రవరి నెలలో ఏకంగా 31?రోజులు నీటిని అందించామని తమ రికార్డులో చూపించి మరి వాటర్ బిల్లులు రాయడం వెలుగులోకి వచ్చింది. ఏకంగా నెలను మార్చేయడం పై గ్రామంలో సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. ఇలాంటి బిల్లు మరెన్నో ఉన్నాయి. జిల్లా స్థాయి ఉన్నట్టుగా అధికారులు స్పందించి రికార్డులను తనిఖీ చేసి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

### గ్రామంలో నిలిచిన పాలన..అధికారుల జోక్యం అవసరం : వార్డు మెంబర్ మహేష్



గ్రామ పంచాయితీలో చెక్ పవర్ కలిగిన ప్రజాప్రతినిధుల వర్గపోరు కారణంగా గ్రామ పంచాయతీ కార్యాలయం మూతపడటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్టిఫికెట్లు, ఇతర అత్యవసర పనుల కోసం వచ్చే గ్రామస్థులు కార్యాలయం చుట్టూ తిరిగి వెనుదిరుగుతు న్నారు. సఫాయి కార్మికులను రాజకీయాల్లోకి లాగి పంచాయతీకి తాళం వేయించడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పంచాయతీ రికార్డులను తనిఖీ చేసి, వివాదాన్ని పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

# ఘనంగా అస్మిత జిల్లా స్థాయి రగ్బీ టోర్నమెంట్

### విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ధన్ పాల్






నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీయడంతో పాటు శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిజామాబాద్‌లో అస్మిత జిల్లా స్థాయి రగ్బీ టోర్నమెంట్ ను ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దన్‌పాల్ సూర్య నారాయణ హాజరై క్రీడాకారులను అభినందించారు. క్రీడల్లో యువత మరింతగా రాణించాలని, జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదిగి నిజామాబాద్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. రగ్బీ అసోసియేషన్ అధ్యక్షుడు నరేష్ అధ్యక్షత వహించారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో నిరంతరం సాధన చేస్తే ఉన్నత స్థాయికి ఎదగవచ్చని సూచించారు. జీజీ కాలేజ్ ప్రిన్సిపాల్ రామ్ మోహన్ రావు మాట్లాడుతూ తమ కళాశాల మైదానాన్ని జిల్లా స్థాయి రగ్బీ టోర్నమెంట్ నిర్వహణకు ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. టోర్నమెంట్‌ను చక్కగా నిర్వహించిన నిర్వాహకులను అభినందిస్తూ, క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొనడం, క్రీడలు సక్రమంగా నిర్వహించబడటం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా క్రీడలకు, క్రీడాకారులకు తమ కళాశాల తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు, జట్లకు నిర్వాహకులు అభినందనలు తెలిపారు. టోర్నమెంట్ విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన కోచ్‌లు, అధికారులు, నిర్వాహకులు, క్రీడాకారులు, సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# నేను బహుజనుల బాణాన్ని.. యువకుల యుద్ధ నినాదాన్ని..





2009 లో టీడీపీ తో పొత్తులో భాగంగా కోస్గీకి చంద్రబాబు. రేవంత్ రెడ్డిలతో కలిసి వచ్చాను.ఇప్పుడు వాళ్లిద్దరూ కూడా ముఖ్యమంత్రులుగా ఉన్నారు. కచ్చితంగా కోస్గీ, కొడంగల్, తెలంగాణ ప్రజల దీవెనలతో నేను కూడా ఈ రాష్ట్రాన్ని నడిపిస్తానని విశ్వాసంతో ఉన్నానన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ఉండగా ఇంకో పార్టీ ఎందుకంటూ మా అక్కాచెల్లెలు ఆలోచన చేస్తున్నారనీ కానీ ఆయా పార్టీలతో మనం బతుకులు ఏమైనా మారాయా? అప్పుడు ఎంత కూలీ వచ్చిందో ఇప్పుడు అంతే వస్తోంది అని అన్నారు.

. . . తెలంగాణలో ప్రతిబిడ్డను చదివించే బాధ్యత తీసుకుంటా

తెలంగాణలోని ప్రతి బిడ్డను చదివించే బాధ్యత మీరు గెలిపిస్తే నేను తీసుకుంటానని టీఆర్ఎస్ చీఫ్ కవిత అన్నారు. తెలంగాణలో విద్య పరిస్థితి దారుణంగా తయారైంది. గురుకుల్లాలో ఫుడ్ పాయిజన్ అవుతోంది.పాలిటెక్నిక్ విద్యను తీసేస్తారంట. విదేశాలకు వెళ్లి కూలీ పనిచేసుకోవాలని ముఖ్యమంత్రి చెబుతాడు.అది కాదు మనం కోరుకున్న తెలంగాణ కచ్చితంగా ఈ పరిస్థితి మారాలన్నారు. ప్రతి ఊరికి ఒక స్కూల్, ప్రతి తరగతి ఒక టీచర్ ఉండాల్సిందేనని జనంబాటలో భాగంగా నాగర్ కర్నూల్ వెళ్తే అక్కడి గవర్నమెంట్ హాస్పిటల్ లో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఒక బాలింత తల్లి వచ్చి తన గోడు చెప్పుకుందని, తన కూతురికి పుట్టిన బిడ్డను చూపించాలంటే వెయ్యి రూపాయిలు లంచం అడిగారంట, బాలింతలు కనీసం వాళ్ల బట్టలు ఉతుక్కునే పరిస్థితి కూడా లేదన్నారు. కానీ మేము అధికారంలోకి వస్తే ఎంత పెద్ద జబ్బైనా సరే రూపాయి ఖర్చు లేకుండా ఆ భారమంతా తమ ప్రభుత్వమే భరించేలా చూస్తామన్నారు.ఇవ్వన్నీ నేను చెబుతుంటే కొంతమంది నవ్వుతూ నేను చిన్న పిల్లను, ఆడబిడ్డను ఏం తెలుసు అంటున్నారు. కానీ నేను ఒక తల్లిని, తల్లి బిడ్డల బాగోగుల కోసం ఆలోచిస్తుంది, బిడ్డల బాగోగుల కోసం లక్ష కోట్లు ఖర్చు అయిన సరే. ఉచిత విద్య, వైద్యం ఉంటే చాలు మేము యువతను నమ్ముతాం, వారి ఆలోచనలను ప్రోత్సహిస్తామన్నారు.

. . . పాలమూరు రైతులు జూరాల రెగ్యులేటర్ పగలగొట్టే పరిస్థితి ఎందుకొచ్చిందో సీఎం చెప్పాలి? మహబూబ్ నగర్ లో కాగ్న,తుంగభద్ర,కృష్ణా నది పారుతున్న సరే ఇక్కడ ప్రజలకు నీళ్లు రావటం లేదని, గతంలో అంటే ఆంధ్రోడి పాలన అని అనుకున్నాం. కానీ 12 ఏళ్లు అయినా సరే ఎందుకు కాలేదని ప్రశ్నించారు. నీళ్లు రాక పాలమూరు రైతులు జూరాల రెగ్యులేటర్ పగలకొట్టి నీళ్లు తీసుకున్నారని, మీరు నీళ్లు ఇచ్చి ఉంటే ఎందుకు రైతులు అలా చేసేవారో ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. రెండు దున్నపోతులు ఇచ్చిన సరే బంగారం పండిస్తా అని గతంలో ముఖ్యమంత్రి గొప్పలు చెప్పిండు కానీ ఇప్పుడు రైతులు యూరియా, నీళ్లు, కరెంట్, రైతు భరోసా, మద్దతు ధర, బోనస్ కోసం కూడా బాధపడే పరిస్థితి తెచ్చారన్నారు. మేము అధికారంలోకి వస్తే జురాల నుంచి నీళ్లు తీసుకోని ఇబ్రహీం పట్నం వరకు పది లక్షల ఎకరాలు నీళ్లు ఇస్తామని, లేదంటే నా పేరు మార్చుకుంటనని సవాల్ విసిరారు. నీళ్లు, యూరియ,కరెంట్ కోసం రైతులు అధికారుల కాళ్లు పట్టుకునే పరిస్థితి ఉందన్నారు.

. . . రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణం ఈ ముఖ్యమంత్రి గద్దెనెక్కిన తర్వాత 2024లో ఒక కుటుంబాన్ని పోలీసులు ఘోరంగా కొట్టారని, ఇప్పటి వరకు వారిపై చర్యలు లేవని: భార్య, భర్తను,కొడుకును ఘోరంగా కొట్టారని ఇప్పటి వరకు చర్యలు లేవని అన్నారు. కుమ్మెర గ్రామంలో అగ్రకులాల కారణంగా రెండు నెలల చాకలి కులానికి చెందిన పాప చనిపోతే ఇప్పటి వరకు చర్యలు లేవన్నారు.మక్తల్ లో ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా ధర్నా చేస్తే ఓ టీచర పై,రైతులపై రౌడీ షీట్ ఓపెన్ చేశారని, నర్సింహులు అనే రైతును గత ప్రభుత్వంలో ఈ ప్రభుత్వంలో పోలీసులు కొట్టి చంపారని ఆరోపించారు. ఇది సామాజిక అన్యాయం కాదా?ఈ కాంగ్రెస్ దురహంకారాన్ని మనం అడగవద్దా? అని ఈ ముఖ్యమంత్రి బలవంతుడనని వీర్రవీగుతున్నాడు. కానీ చలి చీమల చేతిలో బలవంతమైన సర్పం చనిపోయినట్లు ఆయనకు పరాభవం తప్పదన్నారు. ముదిరాజ్, ముస్లింలు, నేతన్నలు, గీతన్నలు వాళ్ల జనాభాకు అనుగుణంగా ప్రాతినిధ్యం ఉండాల్సిందేనన్నారు.మాదిగ,?మాల సోదరులకు కూడా వారికి సమాజంలో గౌరవం దక్కటం లేదని, లగచర్లలో ఈ ముఖ్యమంత్రి లంబాడీ ఆడబిడ్డలపై సాగించిన దాష్టీకం అన్యాయం కాదా అని ప్రశ్నించారు.

. . . తెలంగాణలో మాతృస్వామ్యాన్ని తెచ్చుకుందాం ఎవరి మద్దతు లేకుండా ఓ మహిళ రాజకీయంగా ఎదుగుతుందని నిరూపిస్తానని, పెద్ద పెద్ద నాయకులు మహిళలను లక్ష్మిదేవి తో పోల్చుతారు. కానీ అవకాశాలు ఇవ్వరు. ఈ దేశంలో ఒక్క రాష్ట్రంలో మాత్రమే మహిళ ముఖ్యమంత్రిగా ఉందా? తెలంగాణలో మనం మాతృస్వామ్యాన్ని తెచ్చుకుందామని,మీరంతా గట్టిగా నాతో ఉంటే చాలు కచ్చితంగా అది సాధ్యమవుతుందన్నారు. ఇక్కడి గట్టు,కేటుదొడ్డు మండలాల్లో అక్షరాస్యత రేటు అఫ్గానిస్తాన్ తో సమానంగా ఉందన్నారు. విద్యా శాఖ మంత్రిగాను ఉన్న ముఖ్యమంత్రి సిగ్గుతో తలదించుకోవాలన్నారు.ఈ ముఖ్యమంత్రి కి ఇంకా రెండేళ్లే సమయం ఉంది. ఇప్పటికైనా ఇక్కడ పరిస్థితిని మార్చటం పై దృష్టి పెట్టాలన్నారు. బహుజన రాజ్యం రావాలంటే కాంగ్రెస్ ను గద్దె దించాల్సిందేనన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకొని తిరుగుతున్నాడని, ఉద్యమం చైతన్యం ఉన్న మహబూబ్ నగర్ జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలన్నారు. మహబూబ్ నగర్ లో కాంగ్రెస్ కు 13 సీట్లు ఇస్తే ఎమ్మెల్యేలు ఇసుక, మట్టి, ఇందిరమ్మ ఇళ్ల దందా చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నియోజకవర్గంలో కూడా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు అడుగుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు, ఉద్యోగులకు, ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని, ఇంకా ఎందుకు ఈ కాంగ్రెస్ తో మనం ఉండాలని కచ్చితంగా బహుజన రాజ్యం తెచ్చుకుందామన్నారు.మా పార్టీల బహుజనులకు, యువతకు అవకాశం కల్పిస్తున్నామని మమ్మల్ని ఆశీర్వదించాలని కవిత కోరారు.

# కేసీఆర్ ది రైతు పాలన అయితే..రేవంత్ రెడ్డిది రాక్షస పాలన

ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండి, ప్రభుత్వ విప్ ఉన్నప్పటికీ వందలాది మంది సీనియర్ నాయకులు బీఆర్ఎస్‌లో చేరుతున్నారంటే మళ్లీ కేసీఆర్ ప్రభుత్వం రాబోతోందనడానికి ఇది స్పష్టమైన సంకేతమన్నారు. మూడేళ్ల కాంగ్రెస్ పాలన చూసిన తర్వాత ఎలక్షన్లు పెడితే ఎవరు గెలుస్తారనే సర్వేలన్నీ మళ్లీ కేసీఆర్ రావాలనే చెబుతున్నాయి. విద్యార్థులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు ఏ వర్గం చూసినా కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేదని ముక్తకంఠంతో కోరుకుంటున్నారన్నారు. అది కూడా ట్రిప్పుల మీద ట్రిప్పులు అవుతూ వోల్టేజ్ లేక రైతులు మోటార్లు పంచుకుని నీళ్లు పారించుకునే దయనీయ స్థితికి రాష్ట్రం చేరుకుంది. రైతుబంధును పూర్తిగా ఎగ్గొట్టారని, కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లోనూ కేసీఆర్ రైతుబంధు ఆగకుండా ఇచ్చి రైతులను కాపాడారన్నారు. రేవంత్ రెడ్డి 15,000 ఇస్తానని చెప్పి ఒక పంటకు రెండు ఎకరాలకే వేసి, ఇంకో పంటకు ఎకరానికే పరిమితం చేసి రైతులను నిలువునా మోసం చేశాడని ఆరోపించారు. సాక్షాత్తూ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి మీద ఒట్టుపెట్టి దేవుణ్ని కూడా మోసం చేసిన ఘనుడు రేవంత్ రెడ్డి అని, ఆగస్టు 15 డెడ్ లైన్లు మూడు దాటిపోయినా ఇప్పటికీ సగానికి సగం మందికి రుణమాఫీ కాలేదన్నారు. రైతు ఏ కారణం చేత చనిపోయినా వారం రోజుల్లో 5 లక్షల బీమా ఇచ్చిన కేసీఆర్ ఎక్కడ.. అసలు రైతు బీమానే లేకుండా చేసిన రేవంత్ రెడ్డి ఎక్కడ అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో వడ్ల బస్తాకు 2 నుంచి 5 కిలోల తరుగు తీశారని, అసెంబ్లీలో కూర్చుని తరుగు తీస్తే తోలుతీస్తానని డైలాగులు కొట్టిన రేవంత్ రెడ్డి వాస్తవానికి మిల్లర్లు,బ్రోకర్ల చేతుల్లో తోలుబొమ్మలా మారిపోయాడని విమర్శించారు. కేసీఆర్ పాలనలో ఆటోలో ఇంటికే యూరియా బస్తాలు వస్తే, నేడు యూరియా దొరక్క రైతులు క్యూ లైన్లలో నిలబడుతున్నారన్నారు. 1300 ఉండే డీఏపీ ధర నేడు 2100??2200 కు పెరిగిందన్నారు. ప్రశ్నిస్తే కేసులు, జైళ్లు తప్ప ఈ ప్రభుత్వంలో ఏమీ లేదని కేసులు పెడతాం,?జైల్లో వేస్తామని రేవంత్ రెడ్డి మమ్మల్ని బెదిరిస్తున్నాడన్నారు. 14 ఏళ్లు తెలంగాణ కోసం లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లిన ఉద్యమకారులం మేము.. నీ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు.కరెంట్ రాకపోతే ఎల్‌నినో??నీళ్లు రాకపోతే ఎల్‌నినో అని సాకులు చెబుతున్నారు. ఇది ప్రకృతి తెచ్చిన కరువు కాదు, రేవంత్ రెడ్డి వైఫల్యం వల్ల వచ్చిన కరువు అని ఆరోపించారు.



బతుకమ్మ

21 సెప్టెంబర్ 2026 సోమవారం

# ఎలక్ట్రీషియన్‌లుగా గుర్తించండి

## పనికి తగ్గ వేతనం ఇవ్వండి కొనసాగుతున్న కార్పొరేషన్ నాన్ పీహెచ్ వర్కర్ల నిరసన



నిజామాబాద్, బతుకమ్మ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో స్ట్రీట్ లైట్ వర్కర్స్ గా పని చేస్తున్న నాన్ పీహెచ్ వర్కర్లు తమను ఎలక్ట్రిషి యన్లుగా గుర్తించాలని కోరుతున్నారు. తాము బల్దియాలో వీధి దీపాల వెలుగులు పంచడంలో స్తంబాలను ఎక్కి స్ట్రీట్ లైట్ల బిగింపుతో పాటు మర మ్మత్తులను చేయడం వీధి దీపాలను వెలిగించడం, ఆర్పడం వంటి పనులు చేస్తున్నామని ఎలక్ట్రిషి యన్ గా గుర్తించాని డిమాండ్ తెరపైకి తెచ్చారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ గా ఏర్పడినప్పటి నుంచి నాన్ పీహెచ్ వర్కర్ గా విధుల్లో చేరినా ఇప్పటికి ఎలక్ట్రిషియన్ పనులు చేస్తున్నామని తమకు పనికి తగ వేతనం రావడం లేదని, తాము చేస్తున్న పనికి గుర్తింపు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెల 18 నుంచి ఔట్ సోర్సింగ్ స్ట్రీట్ లైట్స్ ఉద్యోగుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎదుట ధర్నాచౌక్ లో నిరసనకు దిగారు.

జీవో 60, జీవో 63 ప్రకారం సీడీఎంఏ ఉత్తర్వులను అనుసరించి తమను నాన్ పీహెచ్ వర్కర్లుగా కాకుండా ఎలక్ట్రిషియన్ గా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. ఆర్మూర్ మున్సిపాలిటీలో పని చేస్తున్న స్ట్రీట్ లైట్ వర్కర్లకు ప్రతి నెల వేతనం రూ.19,500 చెల్లిస్తుంటే నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో రూ.16500 మాత్రమే చెల్లిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు సర్వీసు కాలం దశాబ్దం పై అనుభవం ఉన్నప్పటికీ వేతనాలు మాత్రం ఇప్పటికి పెరుగడం లేదని వాపోతున్నారు. ఔట్ సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా నియమితులమయ్యామని, స్కిల్స్ లేవని, అర్హత లేదని తెలుపడంతో కార్మిక శాఖ అధికారుల సూచనల మేరకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ మొదలుకుని డిప్యూటీ కమిషనర్, డిఈ వరకు అనుమతి తీసుకుని న్యాక్ లో శిక్షణ పూర్తి చేశామని తెలిపారు. తాము శిక్షణ పూర్తి చేసుకుని స్కిల్డ్ వర్కర్ గా సర్టిఫికెట్లను సమర్పించిన వేతనాలు మాత్రం పెరుగలేదని వాపోయారు. ఈ విషయంలో బల్దియా అధికారులకు విన్నవించినా పట్టించుకోక పోవడంతోనే నిరసన చేస్తున్నట్లు తెలిపారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పరేషన్ లలో 60 డివిజన్ లలో దాదాపు 24 మంది సిబ్బంది స్ట్రీట్ లైట్ వర్క్ లో పని చేస్తున్నారు. ఏళ్ళ తరబడి అనుభవం పని చేసిన రికార్డులు ఉన్నా వేతనాలు లేవని పని భారం తగ్గడం లేదని బాధను వెల్లగక్కుతున్నారు. గతంలో అధికారులు ఇచ్చి,న హామీని అమలు చేయాలని, సీడీఎంఏ ఆదేశాలు అమలు చేయాలని కోరితే బల్దియా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. తాము నిరసన బాట పట్టడంతో బల్దియా అధికారులు బెదిరింపులకు దిగుతున్నారని వాపోయారు. తాము చేయాల్సిన స్ట్రీట్ లైట్ పేనులను ఇతర సిబ్బందోత పని చేయించడమే కాకుండా ఆందోళన విరమించుకపోతే విధుల నుంచి తొలగించి కొత్త వారిని నియమిస్తామని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు 20 ఏళ్ళుగా పని చేస్తున్న వారు మొదలుకుని 15 ఏళ్ళు, 10 సంవత్సరాల సర్వీసు ఉన్న వారిని వేతనాలు పెంచాలని, ఎలక్ట్రిషియన్లుగా గుర్తించాలని, పని భారం తగ్గించాలని కోరుతుంటే ఉద్యోగ భద్రత లేదని, అర్హతల సాకు చూపి తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని, తమ న్యాయమైన డిమాండ్ల కోసం ఆందోళన కొనసాగిస్తామని తెలుపుతున్నారు. ఇప్పటికే ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న ఆందోళనకు ప్రజాసంఘాలు, ప్రజలు, కార్మిక సంఘాలు మద్దతు తెలిపాయి.






## నల్లవెల్లి లో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు నల్లవెల్లి సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించారు, నల్లవెల్లి గ్రామానికి చెందిన 27 మంది లబ్ధిదారులకు గాను 6 లక్షల 28 వేల రూపాయల ప్రభుత్వ సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు, ఈ సందర్భంగా చైర్మన్ నోముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే నిరుపేదల పక్షమని పేర్కొన్నారు, నిరుపేదల సంక్షేమం కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు, నేడు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడు సంవత్సరాలు పూర్తి కాగానే గ్రామంలో 40 నుండి 50 వరకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని గుర్తు చేశారు, రైతులకు రుణమాఫీ, రైతుబంధు సన్న రకం వడ్లకు బోనస్ 500 చెల్లిస్తున్న ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు, ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దండ్ల రాజు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీనివాస్, మండల్ యూత్ అధ్యక్షులు ధామ సుమన్, ఎడ్ల శ్రీనివాస్, రవి, ప్రవీణ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ..

### బిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భూపతి రెడ్డి చేతుల మీదుగా..



ఇందల్వాయి, బతుకమ్మ :ఇందల్వాయి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులకు ఆదివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి చేతుల మీదుగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు, వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరు పాత్రాలను హౌసింగ్ ఏఈ లహరి సమక్షంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించగా వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి మూడున్నర ఏళ్ళు ముగుస్తున్నప్పటికీ ప్రతి గ్రామానికి సుమారు 50 నుండి 60 వరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు, కానీ విని ఎరుగని రీతిలో ప్రతి లబ్ధిదారునికి ఐదు లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం అందించి నివాస గృహాలు లేని వారికి అండగా ఉండడం ఎంతో ఆనందంగా ఉందన్నారు, మండలంలోని ఇందల్వాయి తాండాకు చెందిన సర్పంచ్ సుదర్శన్ నాయక్ సమక్షంలో ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పాత్రలను ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆదివారం క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు, లబ్ధిదారులతోపాటు సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు సుదర్శన్ నాయక్ లబ్ధిదారులతో కలిసి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డికి ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాల్ చందర్, ఎం పి ఓ శ్రీనివాస్, లబ్ధిదారులు భాస్కర్, సవిత, కుమార్, కళా చంద్ర తదితరులున్నారు .

### తడపాకల్ గ్రామపంచాయతీలో

## పోషణ మాసం ప్రోగ్రాం నిర్వాహణ

### గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్

ఏర్గట్ల,బతుకమ్మ: తడపాకల్ గ్రామ పంచాయతీలో గ్రామ సర్పంచ్ జింక స్వప్న అనిల్ కుమార్ చే పోషణ మాసం ప్రోగ్రాం ను నిర్వహించడం జరిగింది.ఇట్టి సందర్భంలో సూపర్వైజర్ గంగ హంస మాట్లాడుతూ పోషక మాసంలో భాగంగా గర్భవతులు,శ్రీమంతాలు మరియు వారు తీసుకోవలసిన పోష క విలువల గురించి మాట్లాడడం జరిగింది.అలాగే 7 నెలల పిల్లలకు అన్న ప్రసాన,అక్షరాభ్యాసం చేయడం జరిగింది.అలాగే సర్పంచ్ జింక స్వప్న మాట్లాడుతూ గ్రామంలోని అంగన్వాడి సూపర్వైజర్,టీచర్లు, గర్భిణీల ఆరోగ్యంపై చెప్పిన విధంగా తగు జాగ్రత్తలతో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మండల్ లెవెల్ అంగన్వాడీ టీచర్లు, మండల్ లీడర్ చంద్రకళ, అనురాధ,భాగ్య,సూర్య పద్మ,ఈ పద్మ,గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.



## శ్రీ శివశక్తి గణేష్ మండలి వద్ద కుంకుమార్చన..



రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండల కేంద్రంలోని చిక్కడపల్లి గ్రామంలో శ్రీ శివశక్తి గణేష్ మండలి వద్ద ఆదివారం కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కుంకుమార్చన కార్యక్రమంలో మహిళలు పాల్గొని గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణేష్ మండపం వద్ద భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పూజారి పరమేష్ మహరాజ్, సర్పంచ్ మచ్కురి రమేష్, గణేష్ మండలి సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అసలైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు కేటాయించాలి..

### - మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తోనే అభివృద్ధి...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : అసలైన నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు సూచించారు. బాన్సువాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ ఆదేశానుసారం ఆదివారం రుద్రూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ గాండ్ల మధు, నాయకులు కొత్తపల్లి రవికిరణ్ లు మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. నిరుపేదలకు సొంత ఇల్లు ఉండాలనే ఉద్దేశంతో కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. రుద్రూర్ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం 486 దరఖాస్తులు వచ్చాయని, ఇప్పుడు నిర్మించిన 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అసలైన అర్హులను గుర్తించి గ్రామసభ ఏర్పాటు చేసి పంపిణీ చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా 150 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు అయిన తరువాత మిగతా అర్హులు ఎవరైతే ఉంటారో వారికి కూడా తహసీల్దార్ స్పందించి ఇంటి నిర్మాణం కొరకు ఖాళీ స్థలాన్ని చూయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు దొర్ సాయిలు, కన్నె ప్రవీణ్, సిరిగిరి శేఖర్, బొట్టె గజేందర్, కొత్తపల్లి రవి కిరణ్, మతీన్, పార్వతి ప్రవీణ్, అల్లా ఉద్దీన్, వంజరి గోపి, శానం పోశెట్టి, సాయికిరణ్, సాయి తేజ, చాంద్ పాషా, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# హనుమాన్ నగర్‌లో భక్తిశ్రద్ధలతో అన్నప్రసాద వితరణ

### డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు!



కామారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి నగరంలోని హనుమాన్ నగర్ లో గణనాథుని వద్ద జరిగిన అన్నప్రసాద వితరణలో కామారెడ్డి డీఎస్పీ ఎస్. మధుసూదన్,సీఐ శ్రీధర్, దేవునిపల్లి ఎస్‌హెచ్‌ఓ రంజిత్ గణనాథుడిని దర్శించుకున్నారు. కమిటీ సభ్యులు, కాలనీవాసులతో మాట్లాడి నిమజ్జన ఏర్పాట్లను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మధుసూదన్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా, భక్తి శ్రద్ధలతో,?బాధ్యత, భద్రతతో నిర్వహించుకోవాలని సూచించారు. సంప్రదాయ డప్పులు, వాయిద్యాలతోనే నిమజ్జనం నిర్వహించాలన్నారు.గతంలో హనుమాన్ నగర్‌లో జరిగిన చోరీలో 4 తులాల బంగారం, 10 తులాల వెండిని దేవునిపల్లి పోలీసులు సాంకేతిక ఆధారాలతో వారం రోజుల్లో రికవరీ చేశారు. పోలీసులకు కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి డీఎస్పీ, సీఐ, ఎస్ఐలను సన్మానించారు.

# స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ

### వైశ్య సంఘం గణేష్ మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే ధన్ పాల్....



ఇందూరు, బతుకమ్మ: వైశ్య సంఘం వినాయక మండపాల్లో నిర్వహించే స్నేహపూర్వక సమ్మేళనమే ప్రసాద్ పార్టీ అని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని గంజ్ లో గల పట్టణ వైశ్య సంఘంలో "ప్రసాద్ పార్టీ" నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూ సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు నడపడంలో వైశ్యులు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. వైశ్యులంతా ఏకతాటిపై నడిచి ఐక్యతతో ముందుకు సాగాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గత 55?సంవత్సరాలుగా తాను ప్రసాద్ పార్టీకి హాజరవుతున్నానని గుర్తు చేశారు. యువజన సంఘం కమిటీ వినాయకుని ఉత్సవాలను అద్భుతంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. సంఘంలో 82 ఏళ్లుగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించడం ఎంతో గర్వకారణం అన్నారు. భవిష్యత్తులో మరింత అద్భుతంగా ఉత్సవాలని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య సేవా సంఘం గణేష్ మండలి అధ్యక్షుడు శివకుమార్ గుప్తా, పట్టణ వైశ్య సంఘం ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, మోటూరి మురళి గుప్తా, అర్వపల్లి పురుషోత్తం గుప్తా, శ్రీనివాస్ గుప్తా, ఆయా అనుబంధ సంఘ ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పడి విద్యార్థి మృతి

### వ్యవసాయ పనులు నిర్వహిస్తున్న విద్యార్థి హఠాన్మరణం

### దేవి తండాలో విషాదం



ఇందల్వాయి, బతుకమ్మ : వ్యవసాయ పనులు చేస్తూ కుటుంబానికి ఆసరాగా ఉంటున్న విద్యార్థి పిడుగుపాటుకు దుర్మరణం చెందారు. ఈ సంఘటన ఆదివారం ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని 44వ నెంబర్ జాతీయ రహదారిలోని దేవి గాడ్ తాండ పంచాయతీ పరిధిలో జరిగింది. దేవిగాడ్ తండాకు చెందిన బాదావత్ చరణ్(18) వ్యవసాయ పొలం వద్దే ప్రాణాలు కోల్పోయాడానీ ఇందల్వాయి ఎస్సై భూక్య సుమలత తెలిపారు. స్థానికులు, ఇందల్వాయి ఎస్సై సుమలత తెలిపిన వివరాలు ప్రకారం ఆదివారం కావడంతో తన సొంత వ్యవసాయ క్షేత్రానికి వెళ్ళిన చరణ్ అకస్మాత్తుగా కురిసిన వర్షానికి పిడుగులు తోడు కావడంతో విద్యార్థి చరణ్ వ్యవసాయ క్షేత్రంలోనే ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్నా చరణ్ ను హుటాహుటిన జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించే క్రమంలోనే మృతి చెందినట్లు తెలిసింది. మృతదేహానికి శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం మార్చురికి తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై సుమలత తెలిపారు.

# వైభవంగా శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి 76 వ వార్షికోత్సవ వేడుకలు ...






**– పది రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం ...**

**– ఉత్సవాల్లో భక్తుల కోలాహలం ..**

రుద్రూర్, బతుకమ్మ : నిజామాబాద్ జిల్లాలో ఎక్కడా లేని విధంగా గణేష్ ఉత్సవాలను రుద్రూర్ మండల కేంద్రంలో శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి వారు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. రుద్రూర్ లో జరిగే శ్రీ సార్వజనిక్ గణేష్ ఉత్సవాలకు ఓ ప్రత్యేకత ఉంది. ఇక్కడ నిర్వహించే ఉత్సవాలకు జిల్లా నలుమూలాల నుంచి భక్తులు తరలివస్తారంటే ఎంతంటే ప్రత్యేకత ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ సంవత్సరం కూడా గణేష్ ఉత్సవాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఘనమైన ఏర్పాట్లు చేశారు. పది రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడనుంది. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు ఉత్సవాలలో పాల్గొని సందడి చేస్తుంటారు. 76 ఏళ్లుగా రుద్రూర్ సార్వజనిక్ గణేష్ ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. 1950లో కాశీనాథ్ అప్ప, దశ హన్మాండ్లు, మోత్కురి నడ్పి గంగారాంలు శ్రావణ మాసంలో దశమి రోజున గ్రామం లోని తమ్మలి గంగారాం ఇంటి వద్ద గణనాథుడిని ఉంచేవారు. చవితి రోజున అక్కడి నుండి విఠలేశ్వర మందిరానికి తీసుకెళ్లి ప్రతిష్ఠించేవారు. నాటి నుంచి నేటి వరకు ఈ ఆనవాయితీ కొనసాగుతూ వస్తోంది. ఉత్సవాలలో భాగంగా సత్య హరిచంద్ర నాటకాలు, ఆర్కెస్ట్రా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు కొనసాగేవి. అప్పట్లోనే భక్తుల్లో ఈ కార్యక్రమాలతో జోష్ నింపారు. గతేడాది 75 ఏళ్ల ప్లాటినం జూబ్లీ అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణలో కమిటీ అధ్యక్షుడు చిదుర వీరేశం, కార్యదర్శి గెంటిల సాయిలుతో పాటు సభ్యుల కృషి విశేషంగా ఉంది. పొదుపు చేసిన విరాళాలు, ఎండోమెంట్ నిధులతో విఠలేశ్వర ఆలయాన్ని నిర్మించి పక్కనే గణేష్ మండపాన్ని ఏర్పాటు



చేశారు. గణేష్ విగ్రహం కొనుగోలుకు ప్రతి సారి విగ్రహదాతలు ముందుకువస్తారు.

**ప్రతిరోజు హోమాలు, ప్రవచనాలు, అన్నదాన కార్యక్రమాలు ..**

రుద్రూర్ గ్రామంలోని శ్రీ సార్వజనిక్ గణేష్ మండలి 76వ వార్షికోత్సవంలో భాగంగా గణేష్ మండలి వద్ద ప్రతిరోజు వేద పండితులచే ప్రవచనాలు, హోమాలు, భజనలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. పది రోజుల పాటు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంటుంది.

**ఉత్సవాల్లో భక్తుల కోలాహలం ...**

శ్రీ సార్వజనిక్ గణేష్ ఉత్సవాల్లో భక్తుల కోలాహలం అధికంగా ఉంటుంది. గణేష్ మండలి కమిటీ నిర్వాహకుల ఆధ్వర్యంలో లక్కీ డ్రా నిర్వహిస్తారు. రుద్రూర్ మండల కేంద్రంతో పాటు వర్ని, బీర్కూర్, బోధన్, ఎడపల్లి, చందూర్, మోస్రా, పోతంగల్, తెలంగాణ సరిహద్దులో ఉన్న మహారాష్ట్ర నుంచి ఉత్సవాలను తిలకించేందుకు భక్తులు భారీగా తరలివస్తుంటారు. గణనాథుడికి మొక్కులు చెల్లించుకోవడంతో పాటు వినాయక నిమజ్జనానికి ముందు రాత్రి నుంచి ఉదయం వరకు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షిస్తుంటారు. జాతర సైతం నిర్వహించడం ఇక్కడ మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు.

# నాగారం శివారులో మహిళ దారుణ హత్య

లింగంపేట, బతుకమ్మ: కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం నాగారం గ్రామ శివారులో ఓ మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. మండలంలోని నాగారం గ్రామానికి చెందిన చింతకుంట అనసూయ (35) అనే మహిళకు కొర్పోల్ గ్రామానికి చెందిన గుట్టమీద సాయిలు అనే వ్యక్తి ఇనుపరాడ్ తో కొట్టి దారుణంగా హత్య చేసినట్లు మృతురాలి తల్లి పోలీసులుకు ఫిర్యాదు చేయగా ఆదివారం ఉదయం ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, లింగంపేట ఎస్సై దీపక్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించారు. హత్య జరిగిన ప్రదేశంలో నిందితుడు చంపడానికి ఉపయోగించిన



ఇనుపరాడ్డును స్వాధీనం చేసుకున్నారు. ఫింగర్ ప్రింట్ సిబ్బందిని పిలిపించి వేలిముద్రలను సేకరించారు. మృతురాలికి తల్లి చంద్రవ్వ, తిరుపతి అనే పదేళ్ల కుమారుడు ఉన్నట్లు గ్రామస్తులు



చెప్పారు. నాగారం గ్రామానికి చెందిన చింతకుంట అనసూయకు అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో పెళ్లి చేశారు. కొన్నేళ్ల తర్వాత భర్త అనసూయను వదిలిపెట్టి వెళ్లిపోయాడు. కాగా అనసూయ కొర్పోల్ గ్రామానికి చెందిన గుట్టమీద సాయిలు అనే వ్యక్తితో గత దశాబ్ద కాలంగా సహజీవనం చేస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలు అనసూయ తన తల్లి చంద్రవ్వ, తిరుపతితో కలిసి జీవనోపాధి కోసం హైదరాబాదులో ఉంటున్నారు. ఇంటి వద్ద సాగు చేస్తున్న పంట పొలాలను చూసేందుకు వారానికోసారి వచ్చి చూసి వెళ్లేదని గ్రామస్తులు తెలిపారు.మృతురాలి తల్లి చంద్రవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు పరారీలో ఉన్నాడని పోలీసులు తెలిపారు.

# గుమ్మిర్యాల్ గ్రామం లో హిందూ సేన ఆధ్వర్యంలో అన్న ప్రసాదం

బతుకమ్మ,ఏర్గట్ల;గుమ్మి ర్యాల్ గ్రామంలో హిందూ సేన ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.గ్రామ ప్రజలు అందరూ పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఇట్టి సందర్భంలో హిందూ సేన అధ్యక్షుడు, ఉపాధ్యక్షులు మాట్లాడుతూ గుమ్మిర్యాల గ్రామ పంచాయతీ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ప్లేట్లను గాని గ్లాసులు గాని వాడకుండా ఇట్టి అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్క వ్యక్తి అలాగే గ్రామ ప్రజలందరూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉండేలా చూడాలని అన్నారు.ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించిన హిందూ సేన యువకులని గ్రామ సర్పంచ్, దేశ బోయిన జమున సంజీవ్ యాదవ్,ఉప సర్పంచ్ జైడి కిషోర్ లను అభినందించారు.





# భగత్ సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

ఇందూర్, బతుకమ్మ : నగరంలోని చంద్రశేఖర్ కాలనీలో భగత్ సేన యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భగత్ సింగ్ యూత్ ఏర్పాటు చేసిన గణనాథుని మండపం వద్ద ఆదివారం భక్తిశ్రద్దలతో ప్రత్యేక పూజ చేశారు. అనంతరం కాలనీవాసులు, భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ ఆర్గనైజేషన్ చైర్మన్ పూర్ణ, కమిటీ సభ్యులు శ్రీనివాస్; నాగ, నిఖిల్ రెడ్డి, బన్ను, మిట్టు, మధు, హైమద్, నాని, శరత్ తదితరులున్నారు.



# జాతీయ సమైక్యత సదస్సుకు చర్చిల ఫాదర్లకు ఆహ్వానం

బాన్సువాడ బతుకమ్మ : జాతీయ సమైక్యత, మత సామరస్యం, పరస్పర సోదరభావం, శాంతి, ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో ఈ నెల 27న బాన్సువాడలో నిర్వహించనున్న జాతీయ సమైక్యత సదస్సుకు ఆహ్వానాలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా ఆదివారం బాన్సువాడ పట్టణంలోని రెండు చర్చిల ఫాదర్లు, నిర్వాహకులతో ప్రతినిధులు సమావేశమై జాతీయ సమైక్యత సదస్సుకు హాజరుకావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. సదస్సు విజయవంతానికి సహకరించాలని కోరారు. భారత్ భిన్న మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నిలయమనీ, అన్ని వర్గాల మధ్య ప్రేమ, సోదరభావం, పరస్పర గౌరవం, మత సామరస్యం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ప్రతినిధులు పేర్కొన్నారు. జాతీయ సమైక్యత సదస్సు నిర్వహణను చర్చి ఫాదర్లు, నిర్వాహకులు స్వాగతించి తమ సహకారం, పాల్గొనడానికి హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రజలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ సమైక్యత, సోదరభావ సందేశాన్ని బలోపేతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ నెల 27వ తేదీ ఆదివారం మగ్రిబ్ నమాజ్ అనంతరం మార్కెట్ యార్డ్ గంజ్, బాన్సువాడలో జాతీయ సమైక్యత సదస్సు నిర్వహించనున్నట్లు



నిర్వాహకులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సదస్సును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఫ్తీ ఉమర్ బిన్ ఈసా ఖాసిమీ, మౌలానా రఫీక్ అష్రఫీ, కౌన్సిలర్ ఖలేఖ్, అఫ్రోజ్ ,మొయిన్ తదితరులు పాల్గొన్నారు.





## రూరల్ నియోజకవర్గంలో

# 375 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు

నిజామాబాద్, బతుకమ్మ :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం, సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజాభిప్రాయానికి అనుగుణంగా పాలన అందిస్తోందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి అన్నారు. ప్రతి పేద కుటుంబానికి సొంతంగా పక్కా ఇల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆదివారం 375 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ఉత్తర్వు పత్రాలను ఎమ్మెల్యే భూపతి రెడ్డి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏమ్మెల్యే మాట్లాడుతూ....మొత్తం రూ.18.75 కోట్ల విలువైన ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, గత పాలనలో పేదల అభివృద్ధిని విస్మరించారని ఎమ్మెల్యే విమర్శించారు. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రతి గ్రామం, తండాలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణానికి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మహిళా సంఘాల ద్వారా అవసరమైన రుణ సదుపాయం కల్పించే చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే వెల్లడించారు. మహిళలకు ప్రభుత్వం తొలి ప్రాధాన్యతనిస్తోందని, అనేక సంక్షేమ కార్యక్రమాలను మహిళల పేరుతో అమలు చేస్తున్నామని చెప్పారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గానికి తొలి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయనిఇప్పటికే 80 శాతం ఇళ్ల నిర్మాణం సైతం పూర్తి చేసుకున్నారని ..మొదటి విడత కోటాలో మిగిలిన 375 మందికి పత్రాలు అందించినట్లు తెలిపారు.

ఈ విడతలో అవకాశం దక్కని అర్హులైన వారికి రెండో విడతలో ఇళ్లు మంజూరు చేస్తామని తెలిపారు. రెండో విడతలో మరో 2 వేల పైక్షిలులు ఇళ్లు నియోజకవర్గానికి రానున్నాయని పేర్కొన్నారు.

# కమ్యూనిటి హాల్ నిర్మాణం పనులకు భూమి పూజ

ఆర్మూర్ , బతుకమ్మ :పట్టణంలోని ఆదర్శనగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం పనులకు గాను ఆదివారం భూమి పూజ కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్యూనిటీ కార్యవర్గం, సభ్యులు భూమిపై గంగజలం చల్లి పసుపు, కుంకుమలు చల్లి, గడ్డపార, పారాలకు కంకణాలు కట్టి పూజ చేసి కొబ్బరికాయలు కొట్టారు. అనంతరం భూమిని త్రవ్వి పారతో మట్టిని తీసీ భూమి పూజను చేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రెసిడెంట్ డిష్ ప్రకాష్ ,స్థానిక కౌన్సిలర్ భుపెందర్ ,కాలనీ వాసులు సౌడ రవి ,బాలరాజు, గోపి,,శ్రవణ్, ప్రవీణ్,శ్యామ్,అనిల్,అరుణ్ రాజు,వేణు,శరత్,జేసు దత్తాద్రి లు పాల్గొన్నారు.



## సంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో

# అన్న ప్రసాదం

నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : నగరంలోని గాజుల్ పెట్ చౌరస్తా వద్ద సంతోషిమాత యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. సంతోషిమాత యూత్ సభ్యులు మాట్లాడుతూ సంతోషిమాత యూత్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ప్లేట్లను, గ్లాసులు గాని వాడకుండా అన్న ప్రసాద కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించామని తెలిపారు. ప్రతి ఒక్క వ్యక్తి అలాగే నగర ప్రజలందరూ నగర ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉండేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన సంతోషిమాత యూత్ యువకులని నగర స్థానిక కార్పొరేటర్ మహేందర్ అభినందించారు.





# రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీలకు తాడ్కోల్ యువకుడు ఎంపిక.




బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ మండలం తాడ్కోల్ గ్రామానికి చెందిన శివ రాష్ట్ర స్థాయి పరుగు పందెం పోటీలకు ఎంపికయ్యాడు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన పరుగు పందెం ఎంపిక పోటీల్లో శివ 100 మీటర్ల విభాగంలో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం శివ తాడ్కోల్‌లోని స్పార్క్ మైండ్ పాఠశాలలో పీఈటీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. క్రీడలపై ఆసక్తితో పాటు సాధన కొనసాగిస్తున్న శివ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల యాజమాన్యం, సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో శివను ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ప్రతిభ కనబరచి విజయం సాధించాలని ప్రిన్సిపల్ పాశం రాజిరెడ్డి, కరస్పాండెంట్ కిరణ్, డైరెక్టర్ రామేశ్వర్ ఆకాంక్షించారు.

# బోర్లంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.

## అధ్యక్షుడిగా సంఘం సాయిరెడ్డి..

## ప్రధాన కార్యదర్శిగా పెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి.





బాన్సువాడ బతుకమ్మ : బాన్సువాడ మండలం బోర్లం గ్రామంలో రెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రెడ్డి సంఘం కుటుంబ సభ్యులు, సంఘ సభ్యులు ఉదయం 10 గంటలకు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించి నూతన పాలకవర్గాన్ని ఎంపిక చేశారు. నూతన కార్యవర్గంలో అధ్యక్షుడిగా సంఘం సాయిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా గొబ్బురు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా బసిరెడ్డి సుధాకర్ రెడ్డి, కోశాధికారిగా బంబెర రాజిరెడ్డి ఎన్నికయ్యారు. సలహాదారులుగా సంఘం పాపిరెడ్డి, చిన్నపట్లోళ్ల వెంకట్రాంరెడ్డి, క్యాంపు సంఘం శ్రీనివాస్ రెడ్డి, పట్లోళ్ల పర్వారెడ్డి, కమటాల శ్రీనివాస్ రెడ్డి, గొబ్బురు జనార్దన్ రెడ్డిలను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ.. రెడ్డి సంఘం సభ్యుల ఐక్యత, సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు. నూతన కార్యవర్గం ఎన్నికకు సహకరించిన సంఘ కుటుంబ సభ్యులు, సభ్యులందరికీ రెడ్డి సంఘం తరఫున, నూతన పాలకవర్గం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నూతన ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ ప్రారంభం.

## హాజరు నమోదులో కొత్త విధానానికి శ్రీకారం.

## జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం.



బాన్సువాడ బతుకమ్మ: కామారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో నూతన ఫేస్ రికగ్నిషన్ సిస్టమ్ (ఎఫ్ఆర్ఎస్) ప్రారంభించినట్లు జిల్లా ఇంటర్మీడియట్ నోడల్ అధికారి షేక్ సలాం తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బంది ఇకపై ఎఫ్ఆర్ఎస్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. ప్రతి కళాశాల ప్రిన్సిపాల్ తమ కళాశాలలో పనిచేస్తున్న సిబ్బంది వివరాలను స్టాఫ్ డేటా రూపంలో అకాడమిక్ మోదులే లో తప్పనిసరిగా నమోదు చేయాలని తెలిపారు. స్టాఫ్ ఎంట్రీ పూర్తయిన అనంతరం సంబంధిత సిబ్బంది అప్రూవల్ ప్రక్రియను నోడల్ ఆఫీస్ సిబ్బందికి తెలియజేసి పూర్తి చేయించుకోవాలని సూచించారు.

### సాంకేతిక సమస్యలకు ప్రత్యేక సహాయం

ఎఫ్ఆర్ఎస్ లో హాజరు నమోదు చేసే సమయంలో ఏవైనా సాంకేతిక సమస్యలు లేదా సందేహాలు తలెత్తితే జిల్లా రిసోర్స్ పర్సన్‌గా ఉన్న బిచ్కుంద ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ సయ్యద్ అబ్దుల్ రజాక్, బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ వజాహత్ అలీలను సంప్రదించి సమస్యలను పరిష్కరించుకోవచ్చని షేక్ సలాం తెలిపారు. ప్రతి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు సిబ్బంది, విద్యార్థులు క్రమం తప్పకుండా ఎఫ్ఆర్ఎస్ లో హాజరు నమోదు చేసేలా కళాశాల ప్రిన్సిపాల్స్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. విద్యా సంస్థల్లో హాజరు నమోదును మరింత పారదర్శకంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు ఈ విధానం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## స్పోర్ట్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



ఇందల్వాయి, బతుకమ్మ : ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామంలోని స్పోర్ట్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద ఆదివారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. అధ్యక్షులు కన్నయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. స్పోర్ట్స్ యూత్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు లోకాని గంగారం నాయకత్వంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ సారథ్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. ఇందల్వాయి రామాలయం ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలాడింది పెద్ద హనుమాన్ నుండి శ్రీ సీతారాముల ఆలయం వరకు భక్తులు శేధ తీరడం గమనార్హం. ఎంతో భక్తి చేతులతో ప్రతి ఏడు నూతన హంగులతో సృష్టించుకున్న భారీ వినాయకుని విగ్రహాన్ని నెలకొల్పడం స్పోర్ట్స్ యూత్ క్లబ్ సభ్యుల ఆనవాయితీ అని, ఈ యేడు కూడా శ్రీ విఘ్నేశ్వరుని విగ్రహం చూపరులను ఆకట్టుకుంటుంది.

## బీర్కూర్‌లో బోర్ల కేబుల్ వైర్ల చోరీ కేసు ఛేదింపు

### 21 బోర్ల కేబుల్ వైర్లు చోరీ.. ఇద్దరు నిందితుల అరెస్ట్.



బాన్సువాడ బతుకమ్మ : బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామ శివారులో రైతులకు చెందిన బోర్ల కేబుల్ వైర్లు చోరీకి గురైన ఘటనను పోలీసులు ఛేదించారు. సెప్టెంబర్ 16వ తేదీ అర్ధరాత్రి వీరాపూర్ గ్రామ శివారులోని 21 బోర్ల వద్ద ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు కట్ చేసి దొంగిలించుకెళ్లారు. ఈ ఘటనపై రైతులు బీర్కూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, బీర్కూర్ ఎస్ఐ రాములు దర్యాప్తు చేపట్టారు. కేసును వివిధ కోణాల్లో విచారించిన పోలీసులు చోరీకి పాల్పడిన ఇద్దరు వ్యక్తులను గుర్తించి శనివారం అరెస్టు చేశారు. చోరీకి గురైన కేబుల్ వైర్లకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనతో రైతులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు సూచించారు.

### రైతులతో ముఖాముఖి

## అవగాహన కార్యక్రమం...

రుద్రూర్, బతుకమ్మ న్యూస్ : రుద్రూర్ మండలంలోని చిక్కడ్ పల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ మచ్కురి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ట్రాయి కన్జర్వ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో రైతులతో ముఖాముఖి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాయి కన్జర్వ్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ అరుణ్ మాట్లాడుతూ..రైతులు వ్యవసాయ ఖర్చులను ఎలా తగ్గించుకోవాలి, నీటి వినియోగాన్ని, పురుగు మందుల వినియోగాన్ని ఎలా తగ్గించాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే స్ట్రింగ్ బయో ఉత్పత్తి గురించి రైతుల అభిప్రాయాలు, ఫీడ్‌బ్యాక్ సేకరించబడింది. రైతులు ఈ ఉత్పత్తి వాడకం వల్ల వరి పంటలో టిల్లరింగ్, పానికల్స్ మరియు దిగుబడి గణనీయంగా పెరిగాయని, అధిక దిగుబడి సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మచ్కురి రమేష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకలన్నింటి వినియోగించుకొని ఆదర్శ గ్రామాలుగా నిలవాలి





### మారుమూల పెద్దమ్మకాడి తండా ఊరంతా ఊట కుంట నిర్మాణంనకు ముందుకు రావడం అభినందనీయం

### ఎంపిడీఓ సంతోష్ కుమార్

భీమ్ గల్, బతుకమ్మ :మండల పరిధిలోని అన్ని గ్రామాలు, తండాలు ప్రభుత్వం ప్రవేశపె డుతున్న అన్ని పథకాలను పూర్తి అవగాహనతో సధ్వినియోగం చేసుకొని ఆదర్శ గ్రామాలుగా నిలవాలని ఎంపీడీఓ సంతోష్ కుమార్ కోరారు. మండలంలోని మండలంలో పెద్దమ్మ కాడి తండాలో వీబిజిఆర్ ఏఎంజీ పథకంలో చేపట్టిన నీటి నిల్వ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వీబిజిఆర్ ఏఎంజీ కింద చేపట్టే కార్యక్రమంలో మేము ముందుంటాం అని కలిసికట్టుగా ముందుకు వచ్చిన ఈ తండాలో ఇప్పటికే 3 వ్యవసాయ నీటి కుంటలను పూర్తి చేసి జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. గ్రామంలో నీటికుంటల ప్రాధాన్యత అవగాహన కార్యక్రమాల ద్వారా సర్పంచ్ రమేష్ ప్రత్యేక చొరవ తో ఈ గ్రామం ఆదర్శ గ్రామం వైపు అడుగులు వేస్తుందన్నారు. ప్రతి ఇంటికి ఇంకుడు గుంత, మురుగు నీటి కాలువలు లేని గ్రామ నిర్మాణ ప్రయత్నంలో వీబిజిఆర్ ఏఎంజీ సిబ్బంది ప్రణాళికలు తయారుచేసి ఒక క్రమ పద్ధతిలో ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామం వైపు పరుగులు తీయి స్తున్నారన్నారు. ఇప్పటికే గ్రామంలో 20 ఇంకుడు గుంతలు 3 కమ్యూనిటీ ఇంకుడు గుంతలు 1 రప్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ పూర్తి చేసి,జీవనోపాధి మెరుగుదల లో భాగంగా 6 గేదెల షెడ్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. వర్షపు నీరును, వాడిన నీరును మన భూమిలోని ఇనికించాలనే నినాదంతో గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. జోరుగా వ్యవసాయ పనులు ఉన్నా కూడా ఆ పనులను సాయంత్రం వేళల్లో చేస్తూ ఉదయం పూట ఊరంతా ఊట కుంటల నిర్మాణం వైపే అడుగులు వేయడం ఒక గొప్ప విషయమన్నారు. గంగాదేవి పల్లె, ఇబ్రహీంపూర్ గ్రామాల స్ఫూర్తి తో గ్రామస్తుల చైతన్యంగా ముందుకు రావడం గర్వనీయమన్నారు. ఇటీవలే జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి జి .సాయన్న ఈ గ్రామాన్ని సందర్శించి గ్రామస్తుల చైతన్య స్ఫూర్తిని అభినందించారన్నారు. గ్రామపంచాయతీ భవనము, స్కూల్ కాంపౌండ్ వాల్ ,స్కూల్ మరుగుదొడ్లు, గ్రామ సంఘ భవన నిర్మాణము, పశువుల తొట్టి నిర్మాణము, నర్సరీ ,స్మశాన వాటిక, ప్లాంటేషన్ పల్లె ప్రకృతి వనం, సిసి రోడ్ల నిర్మాణంఇలా ఒకటి కాదు ప్రతి ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకుంటున్న ఈ తండా ఆదర్శంగా నిలుస్తుందన్నారు. కొత్తగా ఎన్నికైన సర్పంచ్ రమేష్,పాలక మండలి, సీనియర్ మేట్ వకీలు, పంచాయతీ కార్యదర్శి మమత ప్రత్యేక చొరవ చూపడం అభినందనీయమన్నారు. మండలంలో ఈ గ్రామాన్ని మోడల్ విలేజ్ గా ఎంపిక చేయడం జరిగిందని ఎంపిడీఓ తెలిపారు. ఈ గ్రామస్ఫూర్తితో మండలంలోని అన్ని గ్రామాలు కూడా తయారు కావాలని ఆయన కోరారు. VBGRAMG పథకాన్ని సద్వినియోగం చేసుకొని అన్ని గ్రామాలు కూడా ఆదర్శ గ్రామాలుగా ముందడుగు వేయాలని మండల ప్రజలను కోరుకున్నారు. వీబిజిఆర్ ఏఎంజీ అదనపు కార్యక్రమా అధికారి జి నరసయ్య ఈ గ్రామాన్ని దత్తత తీసుకొని ఆదర్శ గ్రామం వైపు అడుగులు వేయిస్తున్నారని, టెక్నికల్ అసిస్టెంట్ రమేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ పూర్ణచంద్,సాంకేతిక సలహాలు ఇస్తూ పనుల నాణ్యతకు పెద్దపీట వేస్తున్నారన్నారు.

ప్రజా ప్రతినిధుల చొరవ ప్రజల యొక్క చైతన్యం అధికారుల ముందు చూపు ఉంటే ప్రతి గ్రామం ఆదర్శ గ్రామం వైపు అడుగులు వేస్తుందని ఎంపిడీఓ అభిప్రాయపడ్డారు.

## విషాదంలోను అవయవాలు దానం కు ముందుకు వచ్చిన వారికి సెల్యూట్


### ట్వీట్ చేసిన హైదరాబాద్ సీపీ సజ్జనార్

హైదరాబాద్, బతుకమ్మ :తీవ్ర విషాదం లో తమ కుటుంబ సభ్యులను, ఆత్మీయులను కోల్పోయిన ఇతరులకు పునర్జన్మ కోసం అవయవాలు దానం కోసం ముందుకు వచ్చిన వారికీ హైదరాబాద్ సీపీ సజ్జనార్ సెల్యూట్ చేస్తున్నట్టు ట్వీట్ చేసారు. ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ లో పోస్ట్ చేసారు... కామారెడ్డి జిల్లా కేంద్రం లోని శ్రీరాం నగర్ కు చెందిన టెక్కీ కుడిక్యాల వినయ్ (26) బ్రెయిన్ ట్యూమర్ తో ఆసుపత్రి లో చేరారు. చికిత్స పొందుతూ ఈనెల 16 న బ్రెయిన్ డెడ్ అయ్యారు. అతని తండ్రి మోహన్ అవయవాలు దానం కు ముందుకు వచ్చారు. యాదాద్రి భువనగిరి జిల్లా జూలూర్ పోచంపల్లి కి చెందిన పద్మ ఆండాలు (60) హెవీ ఫీవర్ తో ఆసుపత్రి లో చేరారు. ఈనెల 17న బ్రెయిన్ డెడ్ కాగా అవయవ దానంతో ఎనిమిది. మందికి పునర్జన్మను ప్రసాదించారు. తీవ్ర విషాదంలోనూ వారి కుటుంబ సభ్యులు ముందుకు వచ్చి చేసిన ఈ అవయవ దానం ఎంతో గొప్పది.





ఆపదలో ఉన్నవారికి ప్రాణదానం చేసి ఆదర్శంగా నిలిచిన ఆ రెండు కుటుంబాల నిర్ణయానికి సెల్యూట్. మరణం తర్వాత కూడా మరొకరి రూపంలో నిరంతరం జీవించే మహత్తర అవకాశాన్ని కల్పిస్తూ, చీకటి నిండిన ఎన్నో కుటుంబాల్లో మళ్లీ వెలుగులు నింపే దివ్యమైన సంకల్పమే అవయవదానం అని సీపీ సజ్జనార్ పేర్కొన్నారు.



## ఉత్తమ ఉపాధ్యాయుడు మధుసూదన్‌కు సన్మానం

ఇందూర్, బతుకమ్మ : నగరంలోని ఎల్లమ్మగుట్టలోని బొబ్బిలివీధిలోని శ్రీ విశ్వజ్యోతి యువజన గణేష్ మండలి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుడు బొబ్బిలి మధుసూదన్ ఘనంగా సన్మానించారు. ఆదివారం బొబ్బిలి వీధిలోని శ్రీ విశ్వజ్యోతి యువజన గణేష్ మండలి సభ్యులు ఇందల్వాయి మండల ఉత్తమ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా రాష్ట్ర ప్రభుత్వంచే గుర్తింపు పొందిన సందర్భంగా యూత్ తరపున శాలువాతో సత్కారించారు. ఈ సన్మాన కార్యక్రమంలో 45 డివిజన్ కార్పొరేటర్ బొబ్బిలి సువర్ణ వేణుగోపాల్, యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.